## క్లుప్తంగా

### 2,3న చేపల చెరువుల వేలం

**రాయదుర్గం రూరల్:** మండలంలోని 74 ఉడేగోళం, బీఎన్‌హళ్లి చెరువుల్లో చేపలు పెంచి విక్రయించుకోవడానికి వేలం వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. జనవరి 2న 74 ఉడేగోళం చెరువుకు ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో, 3వ తేదీ బీఎన్ హళ్లి చెరువుకు సచివాలయ ఆవరణలో వేలం వేస్తామనానరు. ఆసక్తి కలిగిన వారు రూ.1,000 ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

### నేటి నుంచి మూడు ఆర్టీసీ కొత్త సర్వీసులు

**కళ్యాణదుర్గం:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం కళ్యాణదుర్గం డిపో నుంచి మూడు కొత్త అల్ట్రా పల్లెవెలుగు సర్వీసులను ప్రారంభించనున్నట్లు డీఎం రామచంద్ర తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కళ్యాణదుర్గం నుంచి హనిమిరెడ్డిపల్లి, కాలువపల్లి, ఆత్మకూరు, పంపనూరు నాలుగు స్టాప్‌లు ఉండేలా బస్సులు నడుస్తాయన్నారు.

### గెస్ట్ లెక్చరర్లకు వేతనం పెంచాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గెస్ట్ లెక్చరర్ల సంఘం నేతలు

**కళ్యాణదుర్గం రూరల్:** రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి వేతనం పెంచాలని గెస్ట్ లెక్చరర్ల సంఘం నాయకులు మంత్రి ఉషశ్రీచరణ్‌కు వినతి పత్రం అందజేశారు. గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడన్న, కోశాధికారి అనిల్‌కుమార్, శివయ్య శనివారం క్యాంపు కార్యాలయం వద్ద మంత్రిని కలసి సమస్యలు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# సంక్షేమానికి చిరునామా సీఎం జగనన్న



తీటకల్లులో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

**బ్రహ్మసముద్రం:** దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి సంక్షేమానికి చిరునామా గా నిలిచారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం మండలంలోని రాయలదొడ్డి, యనకల్లు, కొత్తిండ్లు, తీటకల్లు గ్రామాల్లో మండల నాయకులతో కలిసి మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం తీటకల్లు గ్రామ సచివాలయం, ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మంత్రి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్ నాయక్, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి లోకేష్, సర్పంచ్‌లు రామ్మోహన్ , కవితమ్మ, ఆదినారాయణరెడ్డి, గోవిందప్ప, ఎంపీటీసీలు తిప్పేస్వామి, బూషప్ప, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్, హనుమంత రెడ్డి, శంకరప్ప, ఆదినారాయణ, రామకృష్ణ, శంకర్ నాయక్, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో మాకు రూ.1.60 లక్షల లబ్ధి చేకూరింది. వైఎస్సార్ సున్నా వడ్డీ, చేయూత, రైతుభరోసా, వైఎస్సార్ పింఛన్ కానుక తదితర పథకాలు మా కుటుంబానికి ఆసరాగా నిలిచాయి. గత టీడీపీ హయాంలో ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పథకాలు అందించేవారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కులమతాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందజేస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– సుధాబాయి

# విడపనకల్లు మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ



వైఎస్సార్‌సీపీలో చేరిన విడపనకలు నాయకులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ:** నియోజకవర్గంలో టీడీపీ పార్టీ రోజురోజుకూ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటుంది. విడపనకల్లు మండలంలో ఆ పార్టీ ముఖ్యనేతలు అనుచరులతో కలసి వైఎస్సార్‌సీపీలోకి శనివారం చేరారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో విడపనకల్లు వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. విడపనకల్లుకు చెందిన టీడీపీ ముఖ్యనేతలు నింబగంటి ఓబులేసు, ఆది, సురేష్, చంద్రాయుడు, ఆనంద్, గునక నాగరాజు, రామాంజనేయులు, వన్నూర్‌స్వామి, బాలాంజనేయులు, చంద్ర, దాదు, పాల్తూరు మల్లికార్జున తదితర 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, జెడ్పీటీసీ సభ్యుడు హనమంతు, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, నాయకులు కరణం భీమిరెడ్డి, సుంకన్న, భరత్‌రెడ్డి, దేశాయిసిద్దు, గిరిబాబు, లతీఫ్, జయసింహ, పీఏసీఎస్ చైర్మన్ శ్రీరాములు, వీరన్న, ఎర్రిస్వామి, లింగన్న పాల్గొన్నారు.

# రాజకీయాలకు మతాన్ని వాడుకోవడం నీచం



సీఐకి వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం మైనార్టీ నేతలు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు

**రాయదుర్గంటౌన్:** వ్యక్తిగత, రాజకీయ కుట్రలకు కొందరు స్వార్థపరులు కులమతాలను వాడుకోవడం నీచమైన చర్య అని వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం నేతలు, ప్రజాప్రతినిధులు అన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుట్రలు, రాజకీయ స్వార్థం నుంచి విలేకరులను కాపాడాలని వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సునార్ ఇస్మాయిల్, మున్సిపల్ వైస్‌చైర్మన్ వలి బాషా, కౌన్సిలర్లు షబ్బీర్, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు బషీర్ అహ్మద్, నిజాముద్దీన్, రఫీక్, హయాత్‌బాషా, జిలాన్ కోరారు. శనివారం వారు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలను అనుకూలంగా వాడుకునే కాలవ శ్రీనివాసులు పచ్చ విలేకరులపై దాడి చేయించి ఆ నేరం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిపై వేస్తాడని ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు. ఇటీవల ప్రభుత్వ విప్ సైతం ప్రెస్‌మీట్ పెట్టి ఆ విలేకరులను కోరారని గుర్తుచేశారు. కొందరికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు ముస్లిం సమాజ ప్రతినిధులంటూ విలేకరుకు అండగా ఉంటామని, కులాలను ప్రస్తావిస్తూ కొంతమంది వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారి చరిత్ర, రాజకీయ నేపథ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అర్బన్ సీఐ శ్రీనివాసులుకు వారు వినతి పత్రం సమర్పించారు.

# తాగునీటి సమస్య రానీయొద్దు



సమస్యలను చైర్‌పర్సన్, అధికారుల దృష్టికి తీసుకొస్తున్న కౌన్సిలర్ పద్మజ

**రాయదుర్గంటౌన్:** వేసవి సమీపిస్తోంది. పట్టణంలో ఏ వార్డుల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె చైర్‌పర్సన్ మాట్లాడుతూ కౌన్సిలర్ల సూచనల మేరకు ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో గుర్తించి పరిష్కరించాలన్నారు. తొలత అజెండాలోని ఐదు అంశాలను సిబ్బంది చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యుల నుంచి అభ్యంతరాలు రాకపోవడంతో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జరిగిన జీరో అవర్స్‌లో పలువురు కౌన్సిలర్ల వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో డీఈ రామ్మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్, ఆర్ఓ కొండన్న, మెప్మా టీఎంసీ నారాయణరెడ్డి , కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### ఉత్సాహంగా ఆర్‌వైఎస్‌ఎల్ క్రికెట్ పోటీలు

**రాయదుర్గంటౌన్:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు, రాయదుర్గం వైఎస్సార్ సీపీ యువనేత కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ కప్(ఆర్‌వైఎస్‌ఎల్ కప్) పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన సెమీఫైనల్ పోటీల్లో శాంతినగర్‌బీ జట్టుపై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ జట్టు, డార్క్‌షైన్ జట్టుపై ప్రిన్స్ లెవన్ జట్లు గెలుపొంది ఫైనల్‌కు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం 11.30 గంటలకు ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు కోఆర్డినేటర్లు ఓబ నాగరాజు, బషీర్, మురళి, నిజాముద్దీన్ తెలిపారు. పోటీలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డితోపాటు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అభిమానులు తరలిరావాలన్నారు.

### రాయితీ పరికరాల వినియోగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్:** బిందు, తుంపర సేద్యాల పరికరాల వినియోగంపై అవగాహన అవసరమని హార్టికల్చర్ అధికారి ధనుంజయ, ఎంఐఏఓలు అశ్విని, మల్లేష్ సూచించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయ ఆవరణలోని ఆర్బీకేలో శనివారం కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, బెళుగుప్ప మండలాల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### మత్స్యకారుల ఉపాధి కల్పనకు కృషి



బీటీపీలోకి చేపపిల్లలు వదులుతున్న దృశ్యం

**గుమ్మఘట్ట:** మత్స్యకారుల జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్ అన్నారు. మండలంలోని బీటీపీ రిజర్వాయర్‌లోకి 2022–23 మిషన్ ఫిషరింగ్ పథకం ద్వారా 2,59,000 (రూపు, మురుగల్లు, కట్లా) చేపపిల్లలను మత్స్యశాఖ అధికారులు, మత్స్యకారులతో కలసి శనివారం ఆయన వదిలారు. ఆయన మాట్లాడుతూ మత్స్యరంగంపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మత్స్యకార డిప్యూటీ డైరెక్టర్ శాంతి, డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీపీ భవాని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మంజునాథ, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకులు పల్లక్కిరెడ్డి, గుమ్మఘట్ట రాజు, మత్స్యకారులు పాల్గొన్నారు.

### పాండురంగస్వామి మాలధారణ వేళల మార్పు

**బొమ్మనహాళ్:** మండలంలోని ఉంతకల్లు రుక్మిణీ పాండురంగస్వామి ఆలయంలో మాలధారణ సమయాన్ని మార్పు చేసినట్లు ధర్మకర్త హనుమంతరెడ్డి శనివారం తెలిపారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా.. ఆ రోజు భక్తులకు తులసీ మాలధారణ వేయకుండా మంగళవారం వేకువజామున ద్వాదశి రోజు మాలధారణ వేస్తామన్నారు. భక్తులు గమనించి సహకరించాలని కోరారు. మద్యపానం మానుకునేందుకు భక్తులు ఇక్కడ ప్రత్యేకంగా మాలధారణ కోసం వస్తుంటారని, గతంలో ఏకాదశి రోజున మాలధారణ వేస్తుండేవాళ్లమని అయితే ఏకాదశి రోజు భక్తులు రద్దీగా ఉన్న నేపథ్యంలో ద్వాదశి తెల్లవారుజామున తులసీ మాలధారణ వేయాలని కమిటీ నిర్ణయించిందన్నారు. ఇప్పటి నుంచి ద్వాదశి రోజు మాలధారణ వేస్తామన్నారు.

### భూ పంపిణీ దరఖాస్తుల పరిశీలన

**కూడేరు:** అసైన్డ్ కమిటీ ద్వారా భూపంపిణీకి వచ్చిన దరఖాస్తుల పరిశీలన శనివారం చురుగ్గా సాగింది. మండల వ్యాప్తంగా భూపంపిణీ కోసం సుమారు 1,400 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పక్కాగా పరిశీలించి అర్హులను గుర్తించాలని ఆర్డీఓ మధుసూదన్ ఇతర మండలాలకు చెందిన తహసీల్దార్లు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. పుట్లూరు తహసీల్దార్ సుమతి, తాడిపత్రి, ఆత్మకూరు, గార్లదిన్నె రెవెన్యూ సిబ్బంది దరఖాస్తుదారుల ఆధార్ , రేషన్‌కార్డు ఆధారంగా వారికి గతంలో భూమి పంపిణీ చేశారా లేదా భూమిని కల్గి ఉన్నారా అని పరిశీలించారు. అర్హత కల్గిన వారందరికీ భూపంపిణీ చేస్తామని తహసీల్దార్ మధుసూదన్ తెలిపారు.

### సచివాలయం సందర్శన

**వజ్రకరూరు:** స్థానిక గ్రామ సచివాలయాన్ని శనివారం ఎంపీడీఓ చంద్రమౌళి సందర్శించారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో మాట్లాడారు. ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతిలో ఏపీ నెంబర్ వన్



మాట్లాడుతున్న భోజరాజ్‌నాయక్, ఉపేంద్రరెడ్డి

**గుమ్మఘట్ట(రాయదుర్గం):** పారిశ్రామిక రంగంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తోందని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పారి అభివృద్ధి జరగడం లేదని ద్వితీయ, తృతీయ శ్రేణి టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాల పాటు కరోనా విపత్కర పరిస్థితులు రాష్ట్రాన్ని కుదిపేశాయన్నారు. అయినా ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా సుపరిపాలన అందిస్తుంటే టీడీపీ నాయకులకు మింగుడుపడడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆదిత్యా టాటా బిర్లా, లక్ష్మీమిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పరిశ్రమలు నెలకొల్పుతుంటే టీడీపీ నాయకులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. కడపలో రూ.12 వేల కోట్లతో ఉక్కుపరిశ్రమ నెలకొల్పేందుకు సీఎం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించారన్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఆదానీ కంపెనీతో రూ.30వేల కోట్లతో 15 వేల ఎకరాల్లో అతిపెద్ద సోలార్ , గ్రీన్ పరిశ్రమలను నెలకొల్పుతున్నట్లు వారు తెలిపారు. సోలార్ ప్రాజెక్టుకు లీజుకిస్తున్న భూముల యజమానులకు అనుమానాలు రేకెత్తించేలా టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నది నిజం కాదా మండిపడ్డారు. ఈ పరిశ్రమల ద్వారా లక్షల మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పచ్చమీడియాలో గ్లోబల్ ప్రచారాలను నమ్మేపరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. విద్య, వైద్య, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. రాయదుర్గంలో 100 పడకల ఆసుపత్రి భవననిర్మాణపు పనులు శరవేగంగా జరుగుతున్నది నిజం కాదా అని తూర్పారాపట్టారు. గత టీడీపీ ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏయే మార్గాల ద్వారా ప్రజలకు ఎంత లబ్ధి చేకూర్చామో, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎంతెంత లబ్ధి చేకూరిందో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతుండడంతో టీడీపీ నాయకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. గత టీడీపీ హయాంలో డి.హిరేహాళ్ ఎంపీపీ భర్తపై టీడీపీ నాయకులు దాడి చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అలాగే సాక్షి విలేకరులపై దాడులు చేసింది నిజం కాదా అని నిలదీశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్‌చైర్మెన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవరెడ్డి పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### అంజన్నకు అభిషేకం


అలంకరణలో అంజన్న

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలు శోభాయమానంగా అలంకరించారు. ప్రధాన అర్చకుడు అనిల్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పురోహితులు వేకువజాము నుంచే స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### టీటీడీ ఈఓ కుటుంబానికి పరామర్శ


టీటీడీ ఈఓ ధర్మారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ ధర్మారెడ్డిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శనివారం పరామర్శించారు. నంద్యాల జిల్లా పారుమంచాల గ్రామంలో టీటీడీ ఈఓ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి ఈనెల 21న గుండెపోటుతో మృతి చెందారు. దీంతో మాజీ ఎమ్మెల్యే విశ్వ వారి స్వగ్రామానికి చేరుకొని చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈఓ ధర్మారెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ అధికార ప్రతినిధి వీరన్న ఉన్నారు.

### ఘనంగా పల్లకీసేవ

ఉరవకొండ రూరల్: మండలంలోని ప్రసిద్ధ పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి కె. విజయ్‌కుమార్, అర్చకుల ఆధ్వర్యంలో శనివారం పల్లకీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి, మేళతాళాలతో ఆలయం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### తాగునీటి కొళాయి ఏర్పాటు

వజ్రకరూరు: మండల కేంద్రంలోని కట్టెల డిపో సమీపంలో రైతులు, పశువుల సౌకర్యార్థం శనివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు, వార్డు సభ్యుడు మల్లికార్జునరెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో తాగునీటి కొళాయిని ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో కొళాయిని ఏర్పాటు చేయాలని అనేక రోజులుగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యం వార్డుసభ్యుడు శనివారం గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చి వెంటనే పైపులైన్ వేయించి కొళాయిని ఏర్పాటు చేయించారు. కొళాయి ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.అ నంతరం గ్రామ సచివాలయంలో వార్డుసభ్యుడు, గ్రామ కార్యదర్శిని రైతులు, కాలనీవాసులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

### బెంగళూరుకు వెళ్లి ఈ-కేవైసీ..


ఈ-కే వైసీ సేకరిస్తున్న వలంటీర్

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి పెద్దతండా గ్రామానికి చెందిన వలంటీర్ శనివారం బెంగళూరుకు వెళ్లి ఈ-కేవైసీ తీసుకున్నారు.గ్రామానికి చెందిన సబావత్ సూర్యానాయక్, కమలాదేవి దంపతులు నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సదరు దంపతులు ఇటీవల పని నిమిత్తం బెంగళూరుకు వెళ్లారు. దరఖాస్తుదారులు గ్రామంలో అందుబాటులో లేకపోవడంతో గ్రామానికి చెందిన వలంటీర్ నాగరాజునాయక్ శనివారం బెంగళూరుకు వెళ్లి వారినుంచి ఈ -కేవైసీ సేకరించారు. వలంటీర్ బెంగళూరుకు వెళ్లి ఈకేవైసీ సేకరించడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..!

రాయదుర్గంటౌన్: పట్టణంలోని జేఆర్ఎస్ కాలనీ, గ్యాస్ గోడౌన్ మధ్య గల అగ్రహారం లేఅవుట్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. భారీస్థాయిలో ముళ్లచెట్లు పెరిగి పొదలుగా ఏర్పడి లేఅవుట్ కనిపించకుండాపోయింది. దీంతో ఈ ప్రాంతాన్ని జూదరులు, తాగుబోతులు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అనువుగా మారిపోయింది. ఈ ప్రాంతం నుంచి ఇందిరమ్మ లేఅవుట్, గ్యాస్ గోడౌన్, పాఠశాలకు నిత్యం పిల్లలు, మహిళలు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు భయపడే పరిస్థితులు ఉన్నాయి. పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ‘పింఛన్ కానుక’ పెంపుతో టీడీపీ ఉలికిపాటు

- పింఛన్‌దారుల్లో అపోహలు సృష్టించేలా ప్రతిపక్షం విషప్రచారం
- అర్హతపై ఆరునెలలకోసారి సాధారణ పునఃపరిశీలనతో కొందరికి నోటీసులు
- అర్హుల పింఛన్‌లు తొలగించే ప్రసక్తే లేదంటున్న అధికారులు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్(ఫైల్)

రాయదుర్గంటౌన్: అవ్వాతాతలు, ఏ ఆసరా లేని అభాగ్యులకు, వితంతువులకు, దీర్ఘకాలిక రోగులకు ఒకటో తేదీ వేకువ జామునే ఇంటికెళ్లి మరీ అందిస్తున్న వైఎస్సార్ సామాజిక భద్రతా పింఛన్ కానుకపై విషం చిమ్ముతున్నారు. అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా పైసా లంచం లేకుండా, సిఫార్సులు, వివక్షతకు ఏమాత్రం తావులేకుండా ఇంటి వద్దకే అందుతున్నాయి. మరోవైపు పింఛన్ కానుక పెంచుకుంటూ పోతామన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ మేరకు జనవరి నుంచి రూ.2,500 నుంచి రూ.2750కు పెంచి ఇవ్వనున్నారు. అంతేకాక అర్హులైన మరికొంతమందికి నూతన పింఛన్లు సైతం మంజూరయ్యాయి. దీన్ని జీర్ణించుకులేని ప్రతిపక్ష టీడీపీ వైఎస్సార్‌సీపీ సర్కారుపై ప్రతి విషయంలోనూ బురద జల్లే కార్యక్రమాలు చేపడుతుండడంతో సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. రాయదుర్గం పురపాలక సంఘంలో డిసెంబర్‌లో 6,628 మంది వివిధ రకాల పింఛన్లు పొందగా రూ.1.60 కోట్ల లబ్ధి చేకూరింది. జనవరి నుంచి పింఛన్‌దారుల సంఖ్య కూడా పెరగనుంది. గతంలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సులతోపాటు లంచం ఇస్తే తప్ప మంజూరయ్యేవి కావు. అదికూడా కేవలం వార్డుకు ఒకటో, రెండో మంజూరయ్యేవి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష టీడీపీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ఏదో ఒకరకంగా దుష్ప్రచారం చేసేలా కుట్రలకు తెరతీశారు.

**ప్రతి ఆరు నెలలకోసారి సాధారణ పునఃపరిశీలన**

సంక్షేమ పథకాలు అందించే క్రమంలో అర్హులెవరూ నష్టపోకుండా ఉండేందుకు ఏటా లబ్ధిదారుల పునః పరిశీలన సాధరణంగా జరుగుతుంది. ఈ క్రమంలో పింఛన్ల పంపిణీలో ఎవరైనా అనర్హులుంటే వారికి సంబంధిత వార్డు సచివాలయాల నుంచి నోటీసులు అందజేస్తారు. ఇది సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ. నోటీసులు అందుకున్న లబ్ధిదారులు అధికారులు చూపిన కారణాలు తప్పు అని 15 రోజుల్లో అర్హతకు సంబంధించిన ఆధారాలు సమర్పిస్తే వారి పింఛన్ తొలగించే ప్రసక్తే ఉండదు. ఆన్‌లైన్ డేటా అప్‌డేషన్ మ్యాపింగ్‌లో కొన్ని సాంకేతిక లోపాలతో మూడు వందల యూనిట్లకన్నా ఎక్కువ విద్యుత్ బిల్లు వచ్చినట్లుగా, పట్టణ ప్రాంతంలో వెయ్యి చదరపు అడుగుల కన్నా ఎక్కువ స్థలం, ఆదాయ పన్ను చెల్లింపు, నాలుగు చక్రాల వాహనం ఉన్నట్లు వస్తుంది. వీటికి సంబంధించి సరైన ఆధారాలు లబ్ధిదారులు సమర్పిస్తే క్షేత్రస్థాయి విచారణ జరిపి సచివాలయాల్లో సరిచేస్తారు.

**పింఛన్ల తొలగింపు అపోహ..**



నోటీసులు అందుకున్న పింఛన్‌దారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు. అర్హులైన ఏ ఒక్కరి పింఛన్ తొలగించే ప్రసక్తి ఉండదు. కొందరి పింఛన్లు తొలగిస్తున్నారనేది అపోహ మాత్రమే. అర్హతపై పునఃపరిశీలన మాత్రమే చేస్తున్నాం. విచారణ చేపట్టిన తర్వాత వచ్చిన నివేదిక ఆధారంగా అనర్హులను మాత్రమే గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హత గల పింఛన్‌దారులకు అన్యాయం జరగదన్నారు.

– దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం

# కొత్త ఏడాది అవ్వాతాతలకు రూ.2,750 పింఛన్


పింఛన్ల పంపిణీకి సిద్ధం చేసిన డబ్బు

రాయదుర్గంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వంలో 2023 జనవరి ఒకటో తేదీ నుంచి అవ్వాతాతల పింఛన్ పెంచుతూ రూ.2,750 ఇవ్వనున్నారు. పండుగలా ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం నుంచి పింఛన్‌దారుల తలుపుతట్టనుంది. రాయదుర్గం పట్టణంలోని 18 సచివాలయాల పరిధిలోని 32 వార్డుల్లో మొత్తం 6,600 పింఛన్లు ఉండగా రూ.1.88 కోట్లను వలంటీర్లు పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు కొత్తగా 188 మందికి కొత్త పింఛన్లు కూడా మంజూరయ్యాయి. వీటిని 3వ తేదీ నుంచి కొత్త పింఛన్‌దారులకు పంపిణీ చేయనున్నారు. పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 22వ వార్డు నాగులకట్ల వద్ద ఆదివారం ఉదయం 6.30 గంటలకు జరిగే పింఛన్ పంపిణీలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతున్నట్లు కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు.

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్ ఫింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి శనివరాం తెలిపారు. మండల వ్యాప్తంగా 6,500 మంది పింఛన్‌దారులకు రూ.1,91,10,000 పంపిణీ చేస్తామన్నారు. రూ.2,500 నుంచి ప్రభుత్వం రూ.2,750 కు పింఛన్ సోమ్మును పెంచిందన్నారు. ఆదివారం తెల్లవారుజామున నుంచే ఫింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పింఛన్ల పెంపుపై ప్రజల్లో సర్వాత్రహర్షం వ్యక్తమవుతుంది.

**మండలానికి 196 నూతన పింఛన్లు మంజూరు**

వజ్రకరూరు: మండలానికి నూతనంగా 196 పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు.శనివారం వజ్రకరూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ నూతనంగా మంజూరైన పింఛన్లను ఆదివారం లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేయడంతోపాటు పింఛన్ సొమ్మును పంపిణీ చేస్తామన్నారు. మండలంలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో నూతన పింఛన్లు మంజూరయ్యాయన్నారు.

# అయ్యప్ప మాలధారుల నిరసన


రాయదుర్గం టౌన్: సీఐకి వినతి పత్రాన్ని అందజేస్తున్న అయ్యప్ప మాలధారులు


కూడేరు: ఎస్ఐకి వినతి పత్రాన్ని అందజేస్తున్న అయ్యప్ప మాలధారులు

రాయదుర్గంటౌన్: అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రాయదుర్గం పట్టణంలో అయ్యప్ప స్వాములు నిరసన చేపట్టారు. శనివారం పట్టణంలోని వినాయక సర్కిల్‌లో బైఠాయించి హిందూ ధర్మాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. వినాయక సర్కిల్ నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ సీఐ శ్రీనివాసులు, తహసీల్దార్ మారుతికి వినతిపత్రం అందజేశారు.

కూడేరు: అయ్యప్ప స్వామిని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన వరంగల్‌కు చెందిన బైరీ నరేష్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అయ్యప్ప స్వామి మండల సొసైటీ అధ్యక్షుడు ఎర్రిస్వామి, కార్యదర్శి చంద్రశేఖర్ , మాలధారులు డిమాండ్ చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సత్యనారాయణను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అతడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

### క్రీడల్లో పట్టుసాధిస్తే ఉజ్వల భవిష్యత్

వజ్రకరూరు: క్రీడల్లో పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2023ను పురస్కరించుకుని క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రప్ప క్రీడా కారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రికెట్, రన్నింగ్, స్కిప్పింగ్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులను పాస్టర్లు డానియల్ వినయ్‌కుమార్, ప్రమీలాజోసేఫ్ తదితరులు అందచేశారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఎస్ఐ సంఘ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికారంలో ఒక న్యాయం..ప్రతిపక్షంలో ఒక న్యాయమా?


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: అధికారులు, పోలీసు వ్యవస్థపై టీడీపీ నాయకులు అధికారంలో ఉంటే ఒక న్యాయం ...ప్రతిపక్షంలో ఉంటే ఒక న్యాయంగా వ్యవహరిస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, నాయకులు సుధీర్, మండల మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, నరేంద్రరెడ్డి మాట్లాడారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో శెట్టూరు మండలం కరిడిపల్లికి చెందిన దుర్గేష్ అనే దళితుడు టీడీపీ నాయకుల దాడిలో చనిపోయాడన్నారు. అప్పట్లో టీడీపీ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా అప్పటి టీడీపీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి అడ్డుకుని దాడి చేసిన వారికి వత్తాసు పలికారని గుర్తుచేశారు. ఇటీవల వలంటీర్‌పై టీడీపీ వారు దాడి చేస్తే .. దీనిపై ఫిర్యాదు ఇచ్చినందుకు జీర్ణించుకోలేని టీడీపీ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగడం సరైంది కాదన్నారు. మంత్రి ఉషశ్రీచరణ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అప్జల్, మమత, కౌన్సిలర్లు అబ్రహాం, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి, నాయకులు తిమ్మరాజు, గోవిందు, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ నాయకుల హైడ్రామా**

శెట్టూరు: విధులు నిర్వర్తిస్తున్న వలంటీర్‌పై దాడి చేసిన టీడీపీ నాయకులను కేసు నుంచి కాపాడేందుకు ఆ పార్టీ నాయకులు స్టేషన్ వద్ద హై డ్రామా చేశారు. చింతర్లపల్లి గ్రామానికి చెందిన వలంటీర్ వీరభద్ర తనపై దాడిచేసిన టీడీపీ నాయకుడు చెన్నకేశవులు ఆయన అనుచరులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఐ యువరాజ్ నిందితున్ని శనివారం ఉదయం స్టేషన్‌కు పిలిపించారు. ఆయనను విచారణ చేపట్టి మరోసారి ఇలా చేయకూడదని నోటీసులు అందజేసి పంపించారు. అయినా వినకుండా టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి, ఆయన తనయుడు మారుతీచౌదరి, నిందితుడు చెన్నకేశవులు, ఇతర నాయకులు స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. చెన్నకేశవులు ఇప్పటికే వివిధ కేసుల్లో పలుమార్లు స్టేషన్‌కు రావడం ప్రజలందరికీ తెలుసు.. అలాంటి వ్యక్తికి వత్తాసు పలకడం ఏమిటని ప్రజలు బిత్తర పోయారు. కేవలం ఉనికిని కాపాడుకోవడాకే తెలుగుదేశం నాయకులు ఇలా చేస్తున్నారంటూ విమర్శించారు.

# అవినీతికి C/O కూడేరు రెవెన్యూ కార్యాలయం

- నాలుగేళ్లలో 14 మంది సస్పెండ్
- తాజాగా మండల సర్వేయర్



తాజాగా సర్వేయర్..

కూడేరు: కూడేరు రెవెన్యూశాఖలో పని చేస్తున్న కొందరు అధికారులు అవినీతికి కేరాఫ్‌గా నిలుస్తున్నారు. అందుకు నిదర్శనం తాజాగా(30న) మండల సర్వేయర్ రహబాషా సస్పెండ్ కావడమే. 2019 నుంచి ఇప్పటికి సర్వేయర్‌తో కలిపి అవినీతి, అక్రమాలకు పాల్పడి సస్పెండైనన వారి సంఖ్య 14 చేరింది. 2019లో రెవెర్యూ అధికారుల అక్రమాలను ‘సాక్షి’ వెలుగులోకి తీసుకురావడంతో తహసీల్దార్, టైపిస్టు, వీఆర్వోలు కలిపి ఏడుగురు సస్పెండ్ అయ్యారు. ఒకేసారి ఒకే కార్యాలయంలో ఇంత మంది సస్పెండ్ కావడం అప్పట్లో సంచలమైంది. ఇది రెవెన్యూ శాఖ చరిత్రలోనే రికార్డుగా నిలిచింది. వారి స్థానాల్లో వచ్చిన అధికారులు కొందరు అక్రమ ధనార్జనే ధ్యేయంగా పని చేయడం గమనార్హం. ఇటీవల తహసీల్దార్ శ్రీనివాసులు రూ.లక్షల్లో ముడుపులు తీసుకుని నకిలీ ఎన్ఓసీలు సృష్టించడంతో ‘సాక్షి’ వెలుగులోకి తీసుకురాగా ఆయన అడ్డంగా దొరికిపోయి జైలు పాలయ్యారు. మండల సర్వేయర్ రహబాషాది కూడేరు మండలమే. సొంతూరు ఇప్పేరు గ్రామం. సర్వే చేయడానికి రూ.వేలల్లో లంచాలు తీసుకుంటున్నట్లు, సర్వే కూడా సరిగా చేయకుండా తప్పుగా చేసి భూ వివాదాలకు కారణమవుతున్నాడని, తన సొంత గ్రామంలో 15 ఎకరాల ప్రభుత్వ భూమిని డీపట్టాగా సృష్టించి తన కుటుంబ సభ్యుల పేర్లపై చేశాడని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఆర్డీఓ పూర్తి స్థాయిలో విచారణ చేసి అవినీతి అక్రమాలు నిజమేనని ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఆ నివేదికను జేసీ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్(ఆర్‌డీడీ)కి పంపారు. పరిశీలించిన ఆర్‌డీడీ సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

**సస్పెండైన వారు..**

ఇద్దరు తహసీల్దార్లు, ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, తొమ్మిది మంది వీఆర్వోలు, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నారు. తాజాగా సర్వేయర్ ఉన్నారు. వరుసకట్టి సస్పెండ్ అవుతున్నా అధికారుల్లో కొంచెం కూడా భయం లేదని , పీడించి లంచాలు తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

### వక్ఫ్ బోర్డు సభ్యుల నియామకం


షేక్షావలి


మాబుపీరా

కళ్యాణదుర్గం: జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడుగా కళ్యాణదుర్గానికి చెందిన షేక్షావలి నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల ఏపీ వక్ఫ్ బోర్డు సీఈఓ అబ్దుల్ ఖాదీర్ నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రియాజ్‌తో పాటు తొమ్మిది మందిని డైరెక్టర్లుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి కేవీ ఉషశ్రీచరణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, మసీదులు, దర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

కణేకల్లు: జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడిగా పెద్ద దేవర మాబుపీరా నియమితులయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణతోపాటు మైనార్టీ సంక్షేమం కోసం కృషి చేస్తానని మాబుపీరా ‘సాక్షి’తో పేర్కొన్నారు.

### వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి


శ్రీరంగాపురంలోని రంగనాథస్వామి

కళ్యాణదుర్గం: పట్టణంలోని పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించే వైకుంఠ ఏకాదశి పూజాకార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు స్వామికి స్నపన తిరుమంజనం, ఉదయం 6 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, భక్తులకు తీర్థప్రసాద వినియోగం ఉంటుందన్నారు. మంగళవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత హారతి, పెరుమాళ్లకు తిరువారాధన, ఉదయం 7 గంటలకు తిరుప్పావడ సేవ ఉంటుందని, అనంతరం భక్తులకుతీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారికి స్వర్ణ తిరునామములను దాతలు మ్యాడం నాగలక్ష్మి, మ్యాడం ఫక్కీరప్ప అందజేస్తామన్నారు.

ఉరవకొండ రూరల్: పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించే వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ కె. విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయశాఖ ఆదేశాలతో ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేశారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించి, తప్పని సరిగా మాస్కులు ధరించాలని ఆయన కోరారు.

బెళుగుప్ప: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం వైకుంఠ ద్వార దర్శనానికి ఆలయాల కమిటీ సభ్యులు, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరంగాపురం గ్రామంలోని రంగనాథ స్వామి, బూదిగుమ్మలో పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలాగే బెళుగుప్పలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలోనూ వైకుంఠద్వార దర్శన ఏర్పాట్లను చేస్తున్నారు. అత్యంత ప్రత్యేకతను కలిగిన శ్రీరంగాపురంలోని ఆలయంలో విష్ణు స్వరూపుడైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి మూలవిరాట్‌కు తెల్లవారుజామున 4.00కు అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వార దర్శనానికి భక్తులను అనుమతిస్తామని మండల దేవాదాయశాఖ అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు.

### పత్తి పంట దగ్ధం

బ్రహ్మసముద్రం: మండలంలోని తీటకల్లు గ్రామంలో శనివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పత్తి పంట కాలి పోయింది. రూ.8 లక్షల వరకూ నష్టం జరిగినట్లు బాధిత రైతు బొబ్బూరి రమేష్ వాపోయాడు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు


కాపు రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్


మాజీ ఎమ్మెల్యే విశ్వ


ఎమ్మెల్సీ శివరాంరెడ్డి

రాయదుర్గం: రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో.. సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరికీ 2023 లో అన్నీ శుభాలే కలగాలని.. కొత్త ఏడాది ప్రతి ఇంటి కొత్త కాంతులు నింపాలని ప్రార్థించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టే అభివృద్ధి విధానాలు, సంక్షేమ పథకాలకు అదనంగా నూతన సంవత్సరంలోనూ ప్రజలకు మరిన్ని ఫలాలు అందుతాయని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ప్రజలతో కలసి కేక్‌కట్‌చేసి కొత్త వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఉరవకొండ: నియోజకవర్గ ప్రజలందరికీ 2023 నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని, ప్రతి ఇంట్లో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శనివారం వేర్వేరుగా విడుదల చేసిన ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలలో కొత్త ఏడాదిలో సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.

### కాలవ చీఫ్ ట్రిక్స్ అంతం కావాలి..

రాయదుర్గం: ఎన్నికలు సమీపించే కొద్ది మాజీ మంత్రి కాలవలో ఓటమి భయం మరింత ఎక్కువైందని, ఈ కారణంగా వైఎస్సార్‌సీపీ నాయకులపై పిచ్చికూతలు కూసే స్థాయికి దిగజారి పోయాడని విప్ కాపు మండిపడ్డారు. ఎల్లో మీడియా ఆయన పట్ల ఎంతబాకా ఊదినా చివరికి పగలిపోయేది కాలవేనని ఎద్దేవాచేశారు. లేనిది ఉన్నట్టు సృష్టించే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, మీరు తవ్వుకునే గోతిలోనే ప్రజలు పాతిపెట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కాలవ, ఎల్లో మీడియా చీప్ ట్రిక్స్ కు 2022లోనే అంతం కావాలని, లేకపోతే ఈ దుష్టచతుష్టాయనాకి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయన్నారు. నీచ సంస్కృతి, వక్ర బుద్ధి కాలవదని, ఇలాంటి దిగజారుడు వ్యక్తిని రాయదుర్గం ప్రజలు నమ్మరనే విషయం గుర్తించుకోవాలన్నారు. మద్యం, మట్టి, ఇసుక వ్యాపారాల్లో ఆరితేరిన వ్యక్తి రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది కాలవ మాత్రమేనని చెప్పేలాగా ఎదిగాడని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులకు అక్రమాలకు చేయాల్సిన అవసరం లేదని హితవుపలికారు. నీ తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడేవారు లేరని, మంచి చేసే వారు ఎవరో.. దోపిడీ దారులెవరో ప్రజలకు తెలియంది కాదన్నారు. నీ ఐదేళ్ల పాలనలో ప్రజలకేంచేశావో .. మా మూడున్నరేళ్ల కాలంలో మేమేం చేశామో ఇంటింటా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని, మాతో కలసి వచ్చే దమ్ము నీకుందా? అని సవాల్ విసిరారు.

### పనుల నాణ్యతలో రాజీపడొద్దు

కూడేరు: పాఠశాల భవన నిర్మాణ పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని ఎంఈఓ చంద్రశేఖర్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్ తదితరులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు సూచించారు. మండలంలోని కొర్రకోడులో నాడు-నేడు పథకం కింద హైస్కూల్ భవన నిర్మాణానికి రూ.1.7కోట్లు నిధులు మంజూరయ్యాయి. శనివారం వారు స్కూల్ భవన నిర్మాణపు పనులను పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాడు-నేడుతో భవన నిర్మాణాలు చేపడుతోంది. స్కూల్ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకుని నిబంధనల మేరకు నిర్మాణపు పనులు చేపట్టాలని వారు సూచించారు.కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పెద్దక్క, వైస్ చైర్మన్ గోపాల్,హెచ్‌ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పశుపోషణలో జాగ్రత్తలు తీసుకోండి


మందులు పంపిణీ చేస్తున్న ఏడీ శ్రీనివాసగుప్త

కళ్యాణదుర్గం రూరల్: పశుపోషణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసగుప్త సూచించారు. మండలంలోని బోరంపల్లి సచివాలయంలో శనివారం మ్యాన్ కైన్డ్, టీటీకే కంపెనీల ఆధ్వర్యంలో రైతులకు పశుపోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, మేకలకు వచ్చే సీజనల్ వ్యాధులను గుర్తించి వైద్యం చేయించుకోవాలన్నారు.

### పేద పిల్లలకు మెరుగైన విద్య


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: ఆర్థికకారణాలతో పేద కుటుంబంలోని పిల్లలు చదువులకు దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. శనివారం కళ్లీమఠం మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవిబాబు, పాఠశాల చైర్మన్ సోమరవి, సభ్యులు భాను, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.